# సంఘపిశాచి ::

రచన :
శ్రీ శ్యామమూర్తి

లోకం, లోకం, నాకేంపనివుంది లోకంతో. పిల్లవెధవలంతా నాలుగు యింగ్లీషుముక్కలు చదువుకొని సనాతనధర్మాన్ని పాడుచేయటానికి ప్రయత్నిస్తారా? నేనేమి ముసలిముండాకొడుకునా? నన్నడానికి వీరంతా యెవరు? యేదినమైనా కాస్త తిండిపెట్టారా, గుడ్డలు యిచ్చారా యీ వెధవలు, 40 సంవత్సరాల పైనవున్నవాళ్లు మళ్ళీ పెళ్లిచేసుకోకూడదంట. ఎవరుచెప్పారో యీ వెధవలకు. నా వయస్సు యిప్పుడు డెబ్భై. దేవుడా అంటూ 60 యేళ్ళ గండంకూడా చల్లగా జారిపోయింది. మనిషికి 100 సంవత్సరాల వయస్సులో 70 పోతే మాత్రము 30 ఏళ్లు నాచిన్నపెళ్ళాంతో కమ్మటి సంసారాన్ని సుఖంగా యెందుకు గడపకూడదు? నాకూ దానికి కూడుగుడ్డలేకుంటే యీ రంకువెధవలు యివ్వద్దులే. వీళ్ళకోసరమై నాజీవితాన్ని, నాసంసారాన్ని పాడుచేసికొంటానా? ఏమైనాసరే మళ్ళీ పిల్లలకోసం నేను పెళ్ళిచేసుకోవలసిందే అంటూ గూనివంపు నడుముతో దగ్గుకొంటూ లోపలనుండి బయటికివచ్చాడు రావు. ఇంతలో శాస్త్రి నున్నగా గొరిగినతలతో, పిలక, శాలువధరించి నమస్కారమండీ రావుగారూ అంటూ అచటికిరాగానే, ఓహో చాలాకాలానికి వస్తిరే శాస్త్రిగారూ, మీరుపోయిన విషయం కాయా, పండా అని అడిగినాడు రావు ఆత్రంతో. శాస్త్రి వెంటనే అందుకున్నాడు. కోదండీ శ్రీమంతులకు బిడ్డనియ్యడానికి యెవరు వెనుదీస్తారు? పైగా కొండంత రెడ్డివచ్చి కొంగుపట్టుకొంటే ఆ. ఊ. అనడంకూడానా అన్నట్లు మీరు లక్ష్మీపుత్రులు మన్మథరూపులు త్యాగులు భోగులు అంటూ తెగపొగడి, లగ్నం రేపు మాఘమాసంలోనే నిశ్చయించాను. అమ్మాయి చక్కటిపిల్ల. రంభలాగుంది. 14 ఏళ్ళుదాటినాయి, ఇక నేడోరేపోఅన్నమాటే. కానీ

...అని అనుమానించాడు శాస్త్రి. ఆ. యేం శాస్త్రులవారూ అనుమానమెందుకు చెప్పండి. డబ్బేమైనా కావాలనికోరినారా? దానికేం. నేను సిద్ధంగావున్నాకదా అంటూ తనసంతోషాన్ని వెళ్ళబుచ్చుకొన్నాడు రావు. ఆ. మీకెంతలేండి. 3 వేలు మాత్రమే ఒకలెక్కలోనిదికాదు. కాని...నాకమీషన్ మీరు యింకా అని శాస్త్రి అంటూవుండగానే అయ్యో దానికేమండీ తీసుకోండి అంటూ దగ్గుతూ లోపలికిపోయి రెండువందలు శాస్త్రి కట్నం చెల్లించాడు రావు. శాస్త్రి మెల్లగా జారిపోయాడు— ధనాశచే ఆపిల్లతండ్రి ఆఅమ్మాయి గొంతుకోశాడు. చూచిచూచి యెవరిస్తారాయనకు పిల్లని. ఇంకేమి ఆయన కుపేంద్రుడైపోయాడు. పిల్లని అత్తగారింటికి పిలుచుకొనిపోయారు.

ఒకనాడు రావు కమలంతో యేమే? నేనంటే నీకు బొత్తిగా యిష్టంలేనట్లేవుంది. నాకేమి కాళ్లు కండ్లు లేవా! ముసలివాణ్ణే అంతేగదా! ఈసంసారమంతా నీకోసమేగదా. నీయిష్టంవచ్చినట్లు చేసుకో. నేవద్దంటానా. అనిప్రారంభించాడు-ఆఅమ్మాయి తనలోతాను నా అదృష్టం యిట్లా కాలిపోయింది. నేనేమిఖర్మంచేశానురా దేవుడా లేకుంటే డబ్బుకాశపడి ఆ పాడుముండాకొడుకు మాతండ్రి నా గొంతుకోశాడు. నా సుఖం, నా జీవితం, నా ఆనందం, నా యవ్వనం అంతా నీటిలోపోసిన పన్నీరైపోవలసిందేనా? ఈ కొరమాలినపెండ్లి యెందుకయింది నాకు. ఏమైనాఅంటే యీ పాడుసంఘం నాప్రాణాలు పెరికేస్తుంది, ఎన్నిటికని యేడవను అనీ తనలోతాను కుమిలికుమిలి యేడ్వడం మొదలుపెట్టింది కమలం.

ఇల్లే కొన్నినెలలు గడిచినాయి. ఒకనాడైనా సంసారసుఖమనేదాన్ని అనుభవించలేదు ఆ అమ్మాయి పాపం. రావు మంచంపట్టాడు, "ఏమే నా ప్రాణంపోతూంది. కాళ్ళు నడుము అట్లా పట్టుకోందూ-రా" అనికేక వేశాడు. యెక్కడాలేనికోపంతో కమలం వచ్చింది. రావేముండా, నేనంటే నీకంత నాత్సారమెందుకూ? ఆ తలదువ్వడం, ఆ జాకెట్టు, ఆ చీర, ఆ స్నో అంతా యెవరికోసరం అంటూ ఒకతన్నుతన్నినాడు వీపుమీద. పాపం కమలం అల్లే కిందపడిపోయింది. మనస్ఫూర్తిగా బట్టకట్టడానికే నోచలేదు ఆపిల్ల పాపం. ఏడ్చుకొంటూ వుంటే యిరుగుపొరుగువారొచ్చి ఓదార్చనైనా లేదు. 2 రోజులు గడిచినాయి. శృతిమించి రాగాన పడింది రావుకు. అంతిమఘడియలు సమీపించాయి. పెళ్ళాన్ని పిలిచాడు. ఏమే నేను పోతువున్నాను. సతికి పతియే దైవము. పిల్లటిచేసి మళ్ళీ పెళ్ళి ప్రయత్నం చేశావంటే నేనెక్కడున్నాసరే నీడొక్క సరేస్తానంటూ అయ్యో, అబ్బా, అంటూ విలవిల తన్నుకున్నాడు అంతే.

స్త్రీకళకు జీవనాధారమైన ఆ కుంకుమ తనంతట తానే మాసిపోయింది. తనకే తెలియదా సంగతి. తెలివొచ్చిలేచింది. గుండెలు బడబడా కొట్టుకొంటూవున్నాయి. ఇంకేముంది. తనజీవితం ఆకాశసౌధమైపోయిందని యీప్రపంచంలో యింక తనకెవ్వరున్నారనుకొంగి. పైగా భర్త చివరిమాటలు బాంబుదెబ్బలాగా తన గుండెకు కొట్టుకొంటూ వున్నాయి. అల్లే నేలమీదపడి తన జీవితం నిరాశాసౌధంలో లీనమైపోయిందని తన శరీరం తనరూపం తన యవ్వనం కాలవాహినిలో లీనమైపోయిందని వెక్కి వెక్కియేడుస్తూ బోర్లపడిపోయింది. పాపం అప్పట్లో యెవరు మాట్లాడిస్తారా అమ్మాయిని. పాడుసంఘం, పాడులోకం.

---

బృందానికి పేరుబడ్డ ఆంగ్ల సినీతారతో ఒక నీగ్రో రాజు "అబ్బ భగవంతుడు మిమ్మల్ని ఇంకా లావుగా నల్లగా చేసివుంటే మోహినిగా అందరినీ ఆకర్షించేవారేనండీ" అన్నాడు.





ఆమె సంతానవతి!
సౌభాగ్యవతి!

పండిత డి. గోపాలాచార్యులవారి

ఆయస్కా

(గర్భాశయరోగనివారిణి)

స్త్రీలకు నిరంతరము కలుగు
ఋతు దోషములను పోగొట్టి
సత్సంతానము కలుగజేయును.

ఆయుర్వేదాశ్రమము

త్యాగరాయనగర్ :: మద్రాసు.